ప్రతి గడపలోనూ సంక్షేమ పథకాలు


సంక్షేమ పథకాలు వివరిస్తున్న శాప్‌నెట్ చైర్మన్ కృష్ణచైతన్య


మేదరమెట్లలో శనగల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన కృష్ణచైతన్య

● రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్ కృష్ణచైతన్య

అద్దంకి రూరల్: ముఖ్యమంత్రి జగనన్న పాలనలో కులమతాలకు అతీతంగా గడప గడపకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్, నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య అన్నారు. శనివారం రాత్రి మండలంలోని బొమ్మనంపాడు గ్రామంలో కృష్ణచైతన్య ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా గ్రామంలోని ఇంటింటికి తిరుగుతూ సంక్షేమ పథకాలు అందుతున్న తీరును లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కృష్ణచైతన్య మాట్లాడుతూ సీఎం జగన్‌కు రోజురోజుకూ ప్రజల్లో పెరుగుతున్న ఆదరణను చూసి ప్రతి పక్షాలు అవాకులు చవాకులు పేలుతున్నారన్నారు. ప్రజలంతా జగనన్న వెంటే ఉన్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో జగనన్నకు అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలోఎంపీపీ అవిశెన జ్యోతి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ జ్యోతి హనుమంతరావు, గ్రామ సర్పంచ్ శ్రీనివాసరావు, స్థానిక నాయకులు, పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలతో రైతులకు మేలు..

మేదరమెట్ల: ప్రభుత్వం గిట్టుబాటు ధరను అందించేందుకు ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని శాప్‌నెట్ చైర్మన్ కృష్ణచైతన్య అన్నారు. కొరిశపాడు మండలంలోని తిమ్మనపాలెం సొసైటీ ఆధ్వర్యంలో శనగ పంటను కొనుగోలు చేసుకునేందుకుగాను మేదరమెట్ల మార్కెట్ యార్డులో కొనుగోలు కేంద్రాన్ని శనివారం ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బాచిన చెంచుగరటయ్య, సర్పంచ్‌లు బొనిగల ఎలిశమ్మ, జంపు హరిబాబు, నేరెళ్ల సుబ్బయ్య, మాజీ సర్పంచ్ జజ్జర ఆనందరావు, పీ.శివారెడ్డి, అన్నెం అంజిరెడ్డి, సొసైటీ సిబ్బంది, మార్కెట్ యార్డు సిబ్బంది పాల్గొన్నారు.

దళిత జాతిని అణగదొక్కుతున్న టీడీపీ


మాట్లాడుతున్న జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు బాబురావు, నాయకులు

● దళితులను కేవలం ఒక పార్టీకే ఆపాదించుకోవడం అవివేకం
● అంబేడ్కర్ ఆశయాలు కొనసాగిస్తున్న ఏకైక నాయకుడు సీఎం జగన్

చినగంజాం: దళిత జాతిని అణగదొక్కేందుకు తెలుగు దేశం పార్టీ చేస్తున్న కుట్రలను దళితులంతా ఐక్యంగా ఉండి తిప్పికొట్టేందుకు సంసిద్ధులై ఉన్నారని బాపట్ల జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు కాటుకూరి బాబురావు అన్నారు. శనివారం ఇంకొల్లు కేంద్రంగా నియోజకవర్గ స్థాయి దళితుల సమావేశం మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ బండారు ప్రభాకరరావు, యేజర్ల సైమన్‌బాబు అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో చంద్రబాబునాయుడు తన అధికార దాహాన్ని తీర్చుకునేందుకు దళితులను ప్రలోభాలకు గురిచేసి తన నక్కజిత్తులతో మోసగించి సీఎం పీఠాన్ని దక్కించుకున్నాడని విమర్శించారు. తన మోసం ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలలో రుజువు అయిందన్నారు. తన కల్లబొల్లి మాటలకు దళితుల గురి కాకుండా రాష్ట్రంలో అంబేడ్కర్ ఆశయాలను కొనసాగిస్తున్న మన ఏకైక సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అని అన్నారు. జగనన్నను తిరిగి ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని బాబురావు అన్నారు. నియోజక వర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పాలెపోగు రాంబాబు మాట్లాడుతూ సీఎం జగన్‌ను విమర్శించే హక్కు టీడీపీ నాయకులకు లేదని, జైభీం, జైతెలుగు దేశం పేరుతో అంబేడ్కర్ పేరును తమ ఒక్క పార్టీకే అపాదించుకునే హక్కు వారికి ఏ మాత్రం లేదన్నారు. కార్యక్రమంలో నూతలపాటి బలరాం, చుండి రవిచంద్ర, మాచవరపు రవికుమార్, మైలా నాగేశ్వరరావు, ఎస్సీ సెల్ కన్వీనర్‌లు గుంటూరు శ్రీనివాసరావు, పాదర్తి ప్రకాష్, పల్లెపోగు ప్రసాద్, అట్లూరి సుకుందరావు, వైస్ ఎంపీపీ తూమాటి చలమయ్య, ఇంకొల్లు, ఇడుపులపాడు, వంకాయలపాడు, యద్దనపూడి దళిత సర్పంచ్‌లు మహేష్, కోటేశ్వరరావు, కురాకుల ఇస్సాక్, బడుగు సతీష్, వీరు, నలతోటి సునీల్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

అన్ని వర్గాల ప్రజల్లో 'మా నమ్మకం నువ్వే జగన్'


ఆదిపూడిలో పథకాల అమలు తీరును వివరిస్తున్న నాయకులు, సచివాలయ కన్వీనర్లు


శంఖవరప్పాడులో సంక్షేమ పథకాల బ్రోచర్ అందజేస్తున్న నాయకులు, వలంటీర్


పూనూరులో పథకాలను వివరిస్తున్న కన్వీనర్లు, గృహసారథులు

యద్దనపూడి: మండలంలోని పూనూరు గ్రామంలో మా భవిష్యత్ జగనన్నే –మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కన్వీనర్లు, గృహసారథులు ప్రతి ఇంటికి తిరిగి ప్రతి అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. లబ్ధిదారుల అభీష్టం మేరకు ఇళ్లకు జగనన్న స్టిక్కర్లు అంటించారు. కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్లు పఠాన్ అయూబ్‌ఖాన్, బత్తుల విమల ఆంజనేయ ప్రసాద్, మేకా సుగుణరావు, బేతపూడి వంశీ, పోపూరి రత్నకుమారి పాల్గొన్నారు.

కారంచేడు: మండలంలోని ఆదిపూడి, యర్రంవారి పాలెం గ్రామాల్లో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో నాయకులు సచివాలయ కన్వీనర్లతో కలసి ముమ్మరంగా నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కారుమూడి సుబ్బారెడ్డి, చల్లా సుబ్బారెడ్డి, గ్రామ సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

అద్దంకి రూరల్: జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమానికి రోజురోజుకూ ప్రజలనుంచి విశేష స్పందన లభిస్తోంది. శనివారం మండలంలోని శంఖవరప్పాడు గ్రామంలో వలంటీర్లు సచివాలయ కన్వీనర్‌లు, గృహసారథులు ఇంటింటికి తిరుగుతూ అందజేస్తున్న పథకాలు వివరించారు. రానున్న ఎన్నికల్లో జగనన్నకు మద్దతుగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో వలంటీర్ శ్రీనివాసరెడ్డి, కన్వీనర్లు, గృహసారథులు, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

భూసార పరీక్షలతో ఖర్చులు తగ్గించుకోవచ్చు


గవినివారిపాలెంలో నమూనాలు సేకరిస్తున్న సిబ్బంది


నాగులపాడులో మాట్లాడుతున్న వ్యవసాయ సంచాలకుడు ధనరాజు


జే.పంగులూరు: మట్టి నమూనా సేకరిస్తున్న ఏవో సుబ్బారెడ్డి


వేమవరం మట్టి నమూనా సేకరణపై అవగాహన కల్పిస్తున్న ఏడీఏ


మార్టూరులో సిబ్బందికి అవగాహన కల్పిస్తున్న ఏడీఏ శ్రీనివాసరావు

జే.పంగులూరు/బల్లికురవ/అద్దంకి రూరల్: భూసార పరీక్షల ద్వారా సాగు ఖర్చులు తగ్గించుకోవచ్చని అద్దంకి మండల సహాయ్యవసాయ సంచాలకులు కె. ధనరాజు అన్నారు. శనివారం మండలంలోని నాగులపాడు గ్రామ రైతు భరోసా కేంద్రంలో మండలస్థాయిలో గ్రామ వ్యవసాయ సహాయకులకి భూమి ఆరోగ్యం, మట్టి నమూనాల సేకరణపై శిక్షణ నిర్వహించారు. ఏవో కొర్రపాటి వెంకటకృష్ణ మాట్లాడుతూ మట్టి నమూన సేకరణలో చాలా జాగ్రత్తగా సేకరించాలన్నారు. గట్ల పక్కన, చెట్ల నీడలో, పశువుల ఏరువు చల్లిన చోట, తడిమట్టి ఉన్న చోట, నమూనాలు సేకరించరాదన్నారు. పరీక్షల్లో నత్రజని భాస్వరం, పొటాష్, ఉదజని సూచిక, లవణ సూచిక, సేంద్రియ కర్బన శాతం ఎంతవరకు ఉన్నాయని తెలుస్తాయన్నారు. కార్యక్రమంలో ఏఈవో కోటేశ్వరరావు, వీఏఏలు పాల్గొన్నారు.

జే.పంగులూరు మండల పరిధిలోని పంగులూరు రైతు భరోసా కేంద్రంలో సచివాలయ వీఏఏలకు ఏఓ సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో భూసార పరీక్షలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

✎ రైతులు భూసార పరీక్షలతో భూముల్లో ఉన్న లోపాలను నివారించుకోవచ్చని వ్యవసాయ శాఖ మార్టూరు ఏడీఏ కేవీ శ్రీనివాసరావు అన్నారు. శనివారం బల్లికురవ మండలంలోని వేమవరం రైతుభరోసా కేంద్రంలో భూసార పరీక్షలపై వీఏఏలకు అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో ఏవో ఎస్‌వీపీ కుమారి, వీఏఏలు పాల్గొన్నారు.

మట్టి పరీక్షతో భూసారం పెంపు..

కారంచేడు/మార్టూరు/యద్దనపూడి: గ్రామాల్లోని ప్రతి ఒక్క రైతు తమకు చెందిన భూముల్లో భూసార పరీక్షలు చేయించుకోవాల్సి ఉందని పర్చూరు సబ్ డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు ఎస్ మోహనరావు అన్నారు. శనివారం ఆయన మండలంలోని ఆదిపూడి, యర్రంవారిపాలెం, తిమిడెదపాడు, కారంచేడు ప్రాంతాలలో రైతు బరోసా కేంద్రాల పర్యవేక్షణలో భూసార పరీక్షలు, మట్టి నమూనాల సేకరణలో రైతులకు అవగాహనలు కల్పించారు. కార్యక్రమంలో ఏవో కే శివనాగప్రసాద్, ఆర్‌బీకేల సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

✎ పర్చూరు వ్యవసాయ సహాయక సంచాలకులు మోహన్‌రావు యద్దనపూడి మండలంలోని జాగర్లమూడి రైతుభరోసా కేంద్రంలో భూసార పరీక్ష, మట్టినమునా సేకరణ కోసం ఆర్బీకే సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వ్యవసాయాధికారి చల్లగుండ్ల ఆదినారాయణ, ఆయా గ్రామాల ఆర్బీకేల సిబ్బంది పాల్గొన్నారు.

✎ రైతులు తాము పండించబోయే పంటలకు సంబంధించిన భూముల్లో ముందుగా భూసార పరీక్షలు చేయటం ద్వారా నాణ్యమైన అధిక దిగుబడులు సాధించవచ్చని మార్టూరు ఏడీఏ కేవీ శ్రీనివాసరావు అన్నారు. స్థానిక ఆర్బీకే సెంటర్‌లో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఏవో కిరణ్‌కుమార్, వీఏఏలు పాల్గొన్నారు.

టెలీ యాప్ ద్వారా ఇంటి నుంచే న్యాయ సాయం

● ప్రకాశం జిల్లా ప్రధాన న్యాయమూర్తి భారతి



మాట్లాడుతున్న ప్రకాశం జిల్లా ప్రధాన న్యాయమూర్తి భారతి

అద్దంకి: టెలీ యాప్ ద్వారా ఎవరైనా ఇంటి నుంచే న్యాయ సహాయం పొందవచ్చని ప్రకాశం జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఏ భారతి అన్నారు. యాప్‌ను అందరూ డౌన్ లోడ్ చేసుకుని న్యాయ సహాయం పొందాలని కోరారు. నల్సా (పేదరిక నిర్మూలన సమర్థవంతంగా అమలు చేయడం) పథకంలో భాగంగా స్థానిక కోర్టు ఆవరణలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన న్యాయ సేవా కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. దీనిలో భాగంగా పట్టణానికి చెందిన అనూషా అకాడెమీ విద్యార్థులు, బెల్ అండ్ బెనెట్ స్కూల్ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా వృద్ధులను వృద్ధాశ్రమాల్లో చేర్చవద్దంటూ గొర్లమిట్ట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన 'కనువిప్పు' రూపకం సందేశాత్మకంగా ఉంది. కోర్టు ఆవరణలో ఏర్పాటు చేసిన వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల ప్రదర్శన, పోలీసు సేవల స్టాల్, మెప్మా, డీఆర్‌డీఏ, అంగన్‌వాడీ, ఉపకరణాల పంపిణీ స్టాల్, న్యాయ సేవాధికార సంస్థ, వైద్య శిబిర స్టాళ్లు ఆకట్టుకున్నాయి. కార్యక్రమానికి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ శ్యామ్‌బాబు అధ్యక్షత వహించారు. ఈసందర్భంగా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ నేటి సమాజంలో కుటుంబ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందన్నారు. గతంలో మాదిరిగా ఉమ్మడి కుటుంబాలు లేకపోవడంతో, యువతకు మార్గనిర్దేశం చేసే పెద్దలు లేకుండా పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి బాబూ నాయక్, సీనియర్ న్యాయవాదులు దశరథరామయ్య, పీఎల్ఎన్ ప్రసాద్ చట్టాల గురించి వివరించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు చంద్రశేఖర్, తహసీల్దార్ జీవీ సుబ్బారెడ్డి, ఏజీపీ వై రమేష్, మున్సిపల్ సిబ్బంది, న్యాయవాదులు, పారా లీగల్ వలంటీర్లు పాల్గొన్నారు.

టీడీపీ ఎమ్మెల్యే తీరు హాస్యాస్పదం

చినగంజాం: కొత్తపాలెం పంచాయతీ పరిధిలో టీడీపీ కార్యకర్తలను ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సమక్షంలో తిరిగి పార్టీలోకి తీసుకుంటున్నట్లు కార్యక్రమాన్ని నిర్వహించడం హాస్యాస్పదంగా ఉందని కొత్తపాలెం ఎంపీటీసీ సభ్యుడు ఎం రాంబాబు శనివారం రాత్రి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శనివారం రాత్రి టీడీపీలోకి చేరిన 12 కుటుంబాలకు చెందిన కార్యకర్తలనుద్దేశించి ఆయన మాట్లాడారు. వారు గతంలో టీడీపీలో ఉంటూ టీడీపీ కార్యక్రమాల్లో పాల్గొంటూ ప్రస్తుతం టీడీపీ తీర్థం పుచ్చుకుంటున్న కార్యకర్తల మాదిరిగా కండువాలు కప్పుకొని మండలంలోని ప్రజలను మోసానికి గురిచేస్తున్నారని ఆయన విమర్శించారు. సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పాలనలో ఇటువంటి జిమ్మిక్కులు చేస్తే మోసపోయేందుకు ప్రజలు అమాయకులు కాదని, పనిచేసే పార్టీ ఏదో ఆ మాత్రం గ్రహించలేని స్థితిలో వారు లేరన్నారు.

రామాలయంలో ప్రత్యేక పూజలు

మార్టూరు: మండలంలోని కోలలపూడి కోదండ రామాలయంలో శుక్రవారం రాత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీరామనవమి పండుగను పురస్కరించుకొని 16 రోజుల పండుగ సందర్భంగా సీతారాముల వారి ఉత్సవ విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించి అనంతరం భజన కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు సూరగాని గంగారావు, మాజీ సర్పంచ్ కంది మళ్ళ వెంకటేశ్వర్లు, సుధాకర్, స్థానిక భక్తులు పాల్గొన్నారు.

జిల్లా మానిటరింగ్ కమిటీ సభ్యుడిగా కట్టా


ఆర్డీవో నుంచి నియామక పత్రం అందుకుంటున్న శ్రీనివాసరావు

చినగంజాం: బాపట్ల జిల్లా ఎస్సీ, ఎస్టీ యాక్ట్ విజిలెన్స్, మానిటరింగ్ జిల్లా కమిటీ సభ్యుడిగా మండలంలోని చినగంజాం అంబేడ్కర్ నగర్‌కు చెందిన కట్టా శ్రీనివాసరావు నియమితులయ్యారు. ఈమేరకు జిల్లా రెవెన్యూ అధికారి నుంచి శనివారం నియామక పత్రం అందినట్లు ఆయన విలేకరులకు తెలిపారు. జిల్లాలో దాడులకు గురైన, గురవుతున్న ఎస్సీ, ఎస్టీ కులాల బాధితులకు అందజేసే సహాయ పునరావాసాలు, చట్టపరిధిలోని నేరాల న్యాయ విచారణ, చట్ట నిబంధనలు సత్వరం అమలు చేయడానికి కృషి చేస్తానని తెలిపారు. తనకు జిల్లా కమిటీ సభ్యుడిగా నియామకానికి సహకరించిన కలెక్టర్, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రిలతో పాటు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు చెప్పారు.

హెల్మెట్ లేని ప్రయాణం నేరం

అద్దంకి రూరల్: హెల్మెట్ లేకుండా ద్విచక్రవాహనాలపై ప్రయాణించటం ప్రమాదకరమని సంతమాగులూరు ఎస్సై శివకుమార్ అన్నారు. శనివారం నో యాక్సిడెంట్ డే సందర్భంగా మండలంలోని పుట్టావారిపాలెం జంక్షన్ వద్ద వాహనాలను తనఖీచేశారు. ఈ సందర్భంగా వాహనదారులకు కౌన్సెలింగ్ నిర్వహించారు.

వైభవంగా కలశాల శోభాయాత్ర

వేటపాలెం: వాసవీ, వైష్ణవి క్లబ్స్ ఆద్వర్యంలో వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారికి 102 మంది మహిళలతో కళశాల శోభాయాత్ర శనివారం వైభవంగా నిర్వహించారు. గ్రామంలో కళశాలతో ఊరేగింపుగా ఆలయానికి చేరుకున్నారు. ఆలయంలో అమ్మవారి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అవగాహనతో అగ్ని ప్రమాదాల నివారణ


కరపత్రాలతో అవగాహన కల్పిస్తున్న అగ్నిమాపక సిబ్బంది


అద్దంకిలో మంటలార్పే విధానాన్ని చూపిస్తున్న సిబ్బంది

చీరాల టౌన్: అవగాహనతోనే అగ్నిప్రమాదాలను నివారించవచ్చని సహాయ చీరాల అగ్నిమాపక కేంద్రం ఏడీఎఫ్‌వో రామకృష్ణ అన్నారు. అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు వాటిని నియంత్రించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై శనివారం పట్టణంలోని రైల్వేస్టేషన్, బస్టాండ్, ఎంజీసీ మార్కెట్, తదితర జనసంచార ప్రాంతాల్లోని ప్రజలు, కార్మికులు, ఉద్యోగులకు అగ్నిమాపక సిబ్బంది ప్రయోగాత్మకంగా వివరించారు. అగ్ని ప్రమాదాలు జరిగిన సమయంలో అగ్నినిరోధకాల ద్వారా వాటిని ఏ విధంగా నియంత్రించాలనేది ప్రయోగాత్మకంగా వివరిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది, ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

అద్దంకి: అగ్ని ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలని అద్దంకి అగ్నిమాపక అధికారి కె. సునీల్‌కుమార్ అన్నారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా శనివారం స్థానిక ఆర్టీజీ గ్యారేజీలో అగ్ని ప్రమాదాల నివారణపై డిపో సిబ్బందికి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డిపో మేనేజర్ రామ్మోహనరావు, డిపో సిబ్బంది, గ్యారేజి కార్మికులు పాల్గొన్నారు.

ఖరీఫ్ సాగుకు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలి


మాట్లాడుతున్న ఆర్‌బీకే చైర్మన్ శ్రీనివాసరావు

వేటపాలెం: ఖరీఫ్ పంటల సాగుకు వ్యవసాయ సిబ్బంది యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని మండల వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ పల్లపోలు శ్రీనివాసరావు సూచించారు. మండల పరిధిలోని దేశాయిపేట–2 రైతు భరోసా కేంద్రంలో మండల వ్యవసాయ సలహా కమిటీ సమావేశం శనివారం నిర్వహించారు. సమావేశంలో ఆర్‌బీకే చైర్మన్ మాట్లాడుతూ 2023 ఖరీఫ్ సీజన్‌కి గ్రామాల వారీగా రైతులకు కావాల్సిన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు యాక్షన్ సిద్ధం చేయాలని తెలిపారు. మండల స్థాయిలో చర్చించిన అంశాలను జిల్లా స్థాయి కమిటీ దృష్టికి తీసుకెళ్లాని కమిటీ తీర్మానించారు. కార్యక్రమంలో ఏవో కాశీవిశ్వనాథ్, కమిటీ సభ్యులు చుండూరి వాసు, జంగిలి రామారావు, బి శ్రీనివాసులు, మద్దసాని చెంచులు సిబ్బంది పాల్గొన్నారు.

క్లుప్తంగా

అంబేడ్కర్ సర్కిల్‌గా నామకరణంపై హర్షం

చీరాల రూరల్: ప్రజా సంఘాల ఐక్య జేఏసీ కోరిక మేరకు ముక్కోణం పార్కు సెంటర్‌ను అంబేడ్కర్ సర్కిల్‌గా నామకరణం చేయడంపై ప్రజా సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. శనివారం స్థానిక బస్టాండ్ వద్దగల ఆర్టీసి ఎంప్లాయిస్ యూనియన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జేఏసీ నాయకులు బత్తుల సామ్యేలు, గుమ్మడి ఏసురత్నంలు మాట్లాడారు. ముక్కోణం పార్కు సెంటర్‌ను అంబేడ్కర్ సర్కిల్‌గా నామకరణం చేసేందుకు సహకరించిన మున్సిపల్ కమిషనర్ రామచంద్రారెడ్డి, అధికారులకు వారు కృతజ్ఞతలు తెలిపారు. అధికారులు, ప్రజా సంఘాల నాయకులు చిత్తశుద్ధితో పని చేస్తే ప్రజలకు ఎటువంటి సమస్యలు ఉండవని వారు పేర్కొన్నారు. అలానే టౌన్‌హాల్ ప్రదేశంలోని కొంత స్థలంలో కొందరు ఆక్రమించి నిర్మాణాలు చేపట్టారని, భవిష్యత్‌లో ఇటువంటివి జరగకుండా ఉండాలంటే ఆక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు.

ప్రశాంతంగా ముగిసిన పది పరీక్షలు

కారంచేడు: ఈ ఏడాది పది పరీక్షల్లో ఎలాంటి ఘటనలు జరగకుండా ప్రశాంతంగా పూర్తి చేశామని పరీక్ష కేంద్రం ఎగ్జామ్ చీఫ్ మూకిరి దేవదత్తం అన్నారు. ఈ నెల 3వ తేదీ నుంచి ప్రారంభమైన 10వ తరగతి పరీక్షల్లో కారంచేడు, కుంకలమర్రు, కొడవలివారిపాలెం గ్రామాలకు చెందిన 145 మంది విద్యార్థులకు గాను అన్ని పరీక్షలకు 145 మంది హాజరయ్యారు. చివరి రోజున పరీక్ష కేంద్రం తనిఖీలను ఫ్లయింగ్ స్క్వాడ్‌గా బల్లికురవ ఎంఈవో తనిఖీలు నిర్వహించారు. కార్యక్రమంలో డిపార్ట్‌మెంట్ ఆఫీసర్ హైమావతి, సిట్టింగ్ స్క్వాడ్ మధుసూదనరావులు హాజరయ్యారు.

అద్దంకి రూరల్: పదోతరగతి పరీక్షలు శనివారంతో ముగిశాయి. అద్దంకిలోని పరీక్ష కేంద్రాల వద్ద పరీక్షలు పూర్తయిన సందర్భంగా కేరింతలు కొడుతూ బయటకు వచ్చారు. స్నేహితులతో కలిసి విజయ చిహ్నాన్ని చూపిస్తూ ఉత్సాహంగా పరీక్ష కేంద్రాల వద్ద హోరెత్తించారు. అద్దంకిలోని ఆరు పరీక్ష కేంద్రాల్లో 1043 మంది పరీక్షలు రాయాల్సి ఉండగా ముగ్గురు గైర్హాజరు కావటంతో 1040 మంది పరీక్ష రాశారు.

విద్యుత్ అక్రమ వాడకంపై దాడులు


కేసుల వివరాలు వెల్లడిస్తున్న విజిలెన్స్ అధికారులు

చినగంజాం: అక్రమ విద్యుత్ వాడకంపై మండలంలోని పలు గ్రామాల్లో విజిలెన్స్ అధికారులు శనివారం దాడులు నిర్వహించారు. మొత్తం 34 బ్యాచ్‌లు అక్రమ విద్యుత్ వాడకంపై దాడులు నిర్వహించి 45 కేసులను నమోదు చేశారు. రూ 3.38 లక్షలు జరిమానా రూపంలో విధించినట్లు ఏఈ గణనారాయణ వివరించారు. దాడుల్లో ఒంగోలు విద్యుత్‌శాఖ ఈఈ టీ హైమావతి, వేటపాలెం డీఈ జే శ్రీనివాసులు, చీరాల డీఈ టీ శ్రీనివాసరావు, పర్చూరు డీఈ ఎస్ రమేష్‌బాబు, చీరాల ఏఈలు, సిబ్బంది పాల్గొన్నారు.

కుట్టు శిక్షణతో పలు ఉపయోగాలు


ధ్రువీకరణ పత్రాలు అందిస్తున్న ప్రిన్సిపాల్ రమణమ్మ

చీరాల టౌన్: చదువుకునే విద్యార్థినులకు నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో అందించిన ఉచిత కుట్టు శిక్షణతో పలు ఉపయోగాలు ఉన్నాయని వైఏ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రమణమ్మ సూచించారు. పట్టణంలోని వైఏ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో చదువుకుంటున్న విద్యార్థినీలకు నెహ్రూ యువకేంద్రం యూత్ ఆఫీసర్ కమల్‌షా ఆదేశాలతో ఉచితంగా కుట్టు శిక్షణను నెల రోజుల పాటు అందించగా శనివారం ముగింపు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, నెహ్రూ యువకేంద్రం నిర్వహకులు మీనాక్షి పాల్గొన్నారు.

మెనూ ప్రకారం భోజనం అందించాలి

చినగంజాం: వసతి గృహాల్లో విద్యనభ్యసించే విద్యార్థులకు మెనూ ప్రకారం ఆహారాన్ని అందించాలని పర్చూరు సీనియర్ సివిల్ జడ్జి, మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఎం కుముదిని ఆదేశించారు. శనివారం ఆమె చెరుకూరు గ్రామంలోని సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహాన్ని సందర్శించారు. తన తనిఖీలో బాగంగా విద్యార్థుల హాజరు పట్టిని పరిశీలించి సదుపాయాలను గురించి అడిగి తెలుసుకున్నారు. వసతి గృహంలోని పరిసరాలను శుభ్రంగా ఉంచాలని, మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని ఆదేశించారు.